
# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 01 జులై, 2025 | పేజీలు :08


## యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం






# పందుల ఉచ్చులో మేషన్ కాలనీ..

### వర్షాకాలంలో వ్యాధుల భయం.. దుర్వాసనతో నివాసితుల ఆందోళన

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని మేషన్ కాలనీలో పందుల బెడద తీవ్రంగా పెరిగింది. కాలనీ లోని వీధుల్లో పందులు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు గడప దాటలేని పరిస్థితి ఏర్పడింది. చెత్తకుప్పల మధ్య తిరుగుతూ, మురుగునీటి కాలువల్లో కాలు మోపుతూ పందులు కాలనీని అపరిశుభ్రత ముట్టడి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో ఇలా పందులు తిరగడంవల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

**దుర్వాసన, ప్రమాదాలు...** పందుల బెడదతో ప్రజలు బలి వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న పందుల వల్ల వాహనదారులు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసితులు చెబుతున్నారు. అకస్మాత్తుగా పందులు రోడ్డుపైకి రావడంతో ప్రమాదాలు తరువాయి 2లో

# పుస్తకాల విక్రయంతో అడ్డగోలుగా దోపిడీ




**ప్రజాపక్షం/ జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో ప్రైవేటు స్కూళ్ల వ్యాపారం కోట్లల్లో నడుస్తుంది. ప్రైవేటు స్కూళ్లను వ్యాపార సంస్థలుగా తీర్చిదిద్దుతున్న జగిత్యాల జిల్లా ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు. జిల్లాలో ప్రైవేటు స్కూల్ ల పుస్తకాల అమ్మకం మూడు పెన్నులు ఆరు నోటు పుస్తకాలుగా జోరుగా సాగుతుంది. పుస్తకాలు తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడితో అధిక రేట్లతో అంటగడుతూన్న యాజమాన్యాలు. ప్రైవేటు స్కూళ్లలో యూనిఫామ్స్, షూస్ వాళ్ళు చెప్పిన షాప్ లోనే తీసుకోవాలంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ కరీంనగర్ రోడ్డుకు ఉన్న ప్రముఖ పేరున్న పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను పక్కనే ఉన్న ఎడిఎంఎస్ ఎలెక్ట్రిక్ టూ వీలర్ షో రూంలో స్కూల్ పేరుతో ఉన్న పుస్తకాలు, క్యారీ బ్యాగ్స్ బహిరంగంగా అమ్ముతూ ఎవరికి కూడా బిల్ ఇవ్వకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో సెలబస్ ఒక్కటే ఐనపట్టికి ప్రైవేటు స్కూలలో నైపుణ్యం పెంపొందిoచేందుకు ప్రత్యేక సెలబస్ ఉంటుందని ఆ బుక్ ఎక్కడ దొరక చెప్పి ప్రైమరీకి 5 వేల రూ హైయ్యర్ 7 వేల రూపాయలు ముక్కు పిండి వాసులు చేస్తున్నారని తల్లితండ్రులు విమర్శలు చేస్తున్నారు. జగిత్యాల విద్యాశాఖ అధికారి రాములు పై విషయమై వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెపుతూ నో ప్రాఫిట్ తో ప్రైవేటు స్కూళ్లలో పుస్తకాలు అమ్ముకోవచ్చు అని జిల్లా విద్యాధికారి చెప్పడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి

# జాప్యం జరగకుండా చూడాలి



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/బోధన్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన భూ భారతి సమస్యల వినతి పత్రాలను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు ఇసుక రవాణా చేసే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెస్‌మెంట్ లెవల్ పూర్తి చేసిన లబ్ధిదారులకు నిధులు అందచేయాలని చెప్పారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి రుణాలు మంజూరు చేసే అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. ఇండ్లు నిర్మించుకునే వారి కోసం స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. నియోజకవర్గంలో 2500ఇండ్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని, ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పట్ల అశ్రద్ధ చూపకుండా కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యను బోధించాలని విద్యాధికారులకు సూచించారు. బోధన్ పట్టణంలో పారిశుద్ధ్య పనులకు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని మునిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ క్రీడాపాఠశాలలో బాక్సింగ్ శిక్షణ ప్రారంభం



కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను సోమవారం నుంచి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు హెడ్ గేర్, గ్లౌసెస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించి మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఇదివరకు ఉన్న క్రీడలతో పాటు కొత్తగా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించామని, పది మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఇందుకోసం మరిన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్ , ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్త కొండ సంపత్ కుమార్, అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి.మురళి పాల్గొన్నారు.

### పేదోడి ఇంటికలను నిజం చేసిన

# ప్రజా ప్రభుత్వం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



3 లో

# ఉద్యోగ విరమణ పదవికి మాత్రమే.. సేవకు కాదు

**జిల్లా విద్యాధికారి రాము**



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఉద్యోగ విరమణ పదవికి మాత్రమే సేవకు కాదని పదవి విరమణ అనంతరం సేవా కార్యక్రమాలు చేయవచ్చని జిల్లా విద్యాధికారి రాము అన్నారు .సోమవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బూస జమునా దేవి గెజిటెడ్ హెడ్మాస్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లన్న పేట ఇన్చార్జ్ మండల విద్యాధికారి పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాము .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమున దేవి క్రమశిక్షణతో కచ్చితత్వంతో పనిచేసేవారని జిల్లాలో సీనియర్ మండల విద్యాధికారి జిల్లా విద్యాశాఖలో ప్రతి ఫిర్యాదులో వారిని ఎంక్వయిరీ ఆఫీసర్ గా నియమించే వారిమని అన్నారు.గత 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో ,ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలుగా మండల విద్యాధికారిగా పనిచేసి ఎందరో విద్యార్థుల కు విద్యాబుద్ధులు నేర్పించినారు అని అన్నారు .ఆమె చేసిన సేవలు మరువలేనియని కొనియాడారు .శేష జీవితాన్ని సుఖమయంగా కొనసాగించాలని ఆకాంక్షించారు .అనంతరం జమున దేవి ని జిల్లా విద్యాధికారి ఘనంగా శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నీరజ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యాల్ల అమర్నాథ్ రెడ్డి,తహశీల్దార్ వరదన్, మండల అభివృద్ధి అధికారి రామ్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద రావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ,మండల విద్యాధికారు లు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి అమానుషం

**ఖండించిన ఐజెయు ప్రెస్ క్లబ్**



**ప్రజా పక్షం / వేములవాడ:** హైదరాబాద్ న్యూస్ ఛానల్ మహా టీవీ పై కొంతమంది దుండగులు దాడి చేయడం పై రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజెయు) అధ్వర్యంలో సోమవారం నిరసనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ భవనం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్ట పాక లక్ష్మణ్ మాట్లాడుతూ మీడియా పై దాడి అమానుషమని మీడియా స్వేచ్ఛను అరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. రాజకీయ నాయకులు కార్యకర్తలతో భయపెట్టి, భయభ్రాంతులకు గురి చేసి దాడులు చేస్తే సహించలేదని హెచ్చరించారు. రాజకీయ ముసుగులో దాడి చేసిన వారి పై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో మీడియా పై దాడులు జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ కలబ్ ఉపాధ్యక్షుడు తాళ్ల పల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, కోశాధికారి నరేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొంగళ్ల రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, జిల్లా దాడుల కమిటీ సభ్యుడు కొక్కుల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మ్యాన శ్రీనివాస్, ఉల్లెందుల మల్లేశం, గుడిసె కిషన్, నామాల శ్రీనివాస్, బాబు యాదవ్, జనార్ధన్, సాయి, జొర్రీగల రవి, ఎర్ర చంద్రశేఖర్, పంపరి శంకర్, రాపల్లి శ్రీనివాస్, నగేష్, దొంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఒ గోవర్ధన్ సేవలు మరువలేనివి :ఎంపిడిఒ సురేష్

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న సుదాటి గోవర్ధన్ సేవలు మరువలేనివని ఎంపీడీవో సురేష్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన పదవి విరమణ, సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అయినప్పటికీ వారి సేవలను విరమణ తర్వాత కూడా ప్రజలకు అందిస్తూనే ఉండాలని ఆయన అన్నారు.ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ పదవి విరమణ పొందడం బాధాకరం అయినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో విరమణ తప్పనిసరి అని అన్నారు. వివిధ మండలాల్లో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎంపీఓ గోవర్ధన్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు,మండల పాత్రికేయులు జిల్లా కమిటీ ఈసీ మెంబర్ శ్రీధర్ రావు, ఆధ్వర్యంలో సైతం సన్మానించారు. ఎంపీఓ గోవర్ధన్ అంకిత భావంతో పనిచేస్తూ జిల్లాస్థాయిలో మెప్పు పొందడం జరిగిందని పలువురు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ ఉద్యోగులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఇప్పటినుండే కృషి చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనసభ్యులు గుజ్జు ల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వైశ్య భవన్లో పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసన సభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గుజ్జుల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీజేపీ బలాన్ని ప్రదర్శించేందుకు గొప్ప అవకాశం. ప్రతి కార్యకర్త ప్రజలతో నేరుగా మమేకమై పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి స్పష్టంగా తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. పార్టీ వ్యూహాలను గ్రామ స్థాయి లో అమలు చేయాలని, ప్రజల మద్దతు పెంపొందించేందుకు సంయుక్త కార్యాచరణపై ఈ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజలు ఎదుర్కొంటున్న వృద్ధాప్య పింఛన్ల ఆలస్యం, రేషన్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ కోతలు, ప్రజావసతుల లోపం వంటి సమస్యలను బీజేపీ కార్యకర్తలు ప్రజల్లోకి చైతన్యపూరితంగా తీసుకెళ్లాలి. ప్రతి బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించాలి” అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సొదరి మహేందర్ యాదవ్, మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం, మాజీ పట్టణ అధ్యక్షులు కామని రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, ఎస్ఎంసి వనజ, లంక శంకర్, చిట్టవేణి సదయ్య, గజభింకర్ పవన్, భూసరపు సంపత్, వలస సాయికిరణ్, కొల్లూరి కుమార్, కొల్లూరి సంతోష్, శేఖర్ మాస్టర్, రమేష్, మెండ శంకరయ్య, ఎల్లవేణి తిరుపతి, రామిడి రవీందర్, మాటూరి లత, చంద్రశేఖర్ తదితర బూత్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, యువమోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్‌ల సేవలు స్ఫూర్తి దాయకం

**జిల్లా ఎస్పి అశోక్‌కుమార్**

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు అందరికి స్ఫూర్తి దాయకమని జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్‌కుమార్ అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ మన్మదరావు, ఎఎస్ఐ ఖాజా నజముద్దీన్‌లను సోమవారం ఎస్పి అశోక్‌కుమార్ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో జరిగిన పదవి విరమణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎస్పి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదన్నారు. సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవివిరమణ చేసిన సేవలు మరువలేనివని పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చని పోలీస్ రిటైర్‌మెంట్ కేవలం తాన వృత్తికి కాని, తాన వ్యక్తిత్వానికి కాదన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబసభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎస్ఐ మన్మదరావు, ఎఎస్ఐలు ఖాజ నజమొద్దీన్‌లను పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పందులఉచ్చులో మేషన్ కాలనీ..

(మొదటి పేజీ తరువాయి)

సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కాలనీలోని మలమూత్రాల వాసనతో ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని, పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులకు సమస్యను ఎన్నోసార్లు తెలియజేసినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పందులను వెంటనే పట్టించి కాలనీలోని వాతావరణాన్ని శుభ్రంగా మార్చాలని, లేకపోతే తీవ్ర నిరసన కార్యక్రమాలకు దిగతామని హెచ్చరించారు. ఇప్పటికైన సంబంధిత అధికారుల స్పందించి పందుల బెడద నుండి కాలనీ వాసులను కాపాడాలని స్థానిక కాలనీ వాసులు కోరుతున్నారు.

## గ్రీవెన్స్ డే-బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఎస్‌పి .అశోక్‌కుమార్**

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11మంది ఆర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగ్‌లో లేకుండా చూడాలని చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందు పరుస్తు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష




**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు శాంతియుత దీక్ష చేపట్టారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు, 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెలా రూ.20 వేల పెన్షన్, ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తిప్పరాజు రమేష్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, మాజీ ఎంపిటిసి ఆమెరిశెట్టి రాయలింగం, మాజీ వార్డు సభ్యుడు అమీరి శెట్టి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గరిగే శ్రీను తదితరు పాల్గొన్నారు.

# పేదోడి ఇంటికలను నిజం చేసిన ప్రజా ప్రభుత్వం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపేద కుటుంబాల ఇంటికలను నిజం చేసి వారి ముఖాల్లో చిరునవ్వులను చిందించేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేసిందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారంసుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి, భూపతిపూర్, నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్య పల్లి తదితర గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలను ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. మండలంలోని ఐతరాజ్ పల్లి లో రూ.57 లక్షల నిధులతో, భూపతి పూర్ లో రూ.33 లక్షల నిధులతో, గొల్లపల్లి లో రూ.48 లక్షల నిధులతో, నారాయణరావుపల్లి లో రూ.15 లక్షల నిధులతో, సాంబయ్య పల్లి గ్రామంలో రూ.15లక్షల నిధులతో చేపట్టిన పలు సిసి రోడ్లకు సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి లబ్ధిదారులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రొసీడింగ్స్ అందజేసి ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడం వల్లే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు.అలాగే,ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు,ఎంపీపీలు ఇతరత్రా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, జానీ, తిరుమల్ రావు, వెంకటరమణ రావు,గుజ్జేటి వెంకన్న,బంగారు రమేష్, ఎర్రం రాజిరెడ్డి,నాయిని రాజిరెడ్డి, రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి,శెంకర్, శ్రవణ్ రాజిరెడ్డి,చిన్నయ్య అరవైరైక, ఎంపీడీవో, పలువురు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్ ,తండ్రి బొలిశెట్టి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం దమ్మన్నపేట లోని ఆయన నివాసానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి వెంట మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హన్మాండ్లు, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొలిశెట్టి రాజిరెడ్డి ,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాదం రమేష్, అశోక్ రావు,బలభక్తుల కిషన్,మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బస్సును వెనక నుంచి డికొన్న బైక్

### చర్లపల్లి గ్రామ యువకుడు మృతి మరో ఇద్దరికి గాయాలు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి బస్సును వెనక నుంచి బైక్ డికొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల చర్లపల్లి చెందిన దుమ్మల రాకేష్ ఆదివారం రోజున రాత్రి తొమ్మిది గంటల సమయంలో తన స్నేహితులతో తిప్పన్నపేట నుంచి తన బండిపై జగిత్యాల వస్తుండగా రాజీవ్ చౌక్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న ఒక ట్రావెల్స్ బస్సు డ్రైవర్ స్పీడ్ బ్రేకర్ల వద్ద సడన్ బ్రేక్ వేయడంతో రాకేష్ నడుపుతున్న బైకు అదుపు తప్పి బస్సు వెనకాల వేగంగా గుద్దుకోవడంతో రాకేష్ తలకు తీవ్ర రక్త గాయం కాగా,బండిపై కూర్చున్న గడ్డం సుమన్, కార్తీక్ కు కూడా గాయాలయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాకేష్ రాత్రి పది గంటలకు చికిత్స పొందుతూ మరణించాడు. రాకేష్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న రాకేష్ కు భార్య మూడు సం,రాల చిన్న బాబు ఉన్నాడని బంధువులు తెలిపారు. మృతుని భార్య దుమ్మల సోనీ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కెసిఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గోదావరిఖని :** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆగం పట్టిస్తున్నదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం అంతర్గాం మండలంలోని పెద్దంపేటలో తెలంగాణకు కెసీఆర్ పాలన శ్రీరామరక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ, పదేళ్ల కెసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతి సాధించిందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అమలు చేసి అందరిలో ఆనందం నింపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అండగా కెసీఆర్ నిలిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసాతో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు వేచి చూస్తున్నరన్నారు. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోల సంతోష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఆముల నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు కొలిపాక శరణ్య మధూకర్‌రెడ్డి, బండారి ప్రవీణ్‌కుమార్, ధర్మాజీ కృష్ణ, మెరుగు పోచం, కొల్లూరి సతీష్, ధర్ని రాజేష్, అర్శనపల్లి శ్రీనివాస్, సందెల మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, పుట్ట శ్రీనివాస్ యాదవ్, కరివేద రాజిరెడ్డి, కరివేద శ్రీనివాస్‌రెడ్డి, బండి శ్రీనివాస్‌గౌడ్, ఆముల సరన్, మెరుగు రమేష్‌గౌడ్, బండి మహేష్‌గౌడ్, కోల మధుకర్, కోల స్వామి, మాటేటి రవి, సందనవేని సాయి, నోముల విజేందర్‌రెడ్డి, బండి వీరయ్యగౌడ్, తమ్మనవేని గంగయ్య, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, తమ్మనవేని కనకయ్య, బండి ఐలయ్యగౌడ్, తమ్మనవేని పోచం, బోనాల లింగయ్య, ఆడెపు శంకర్, గుండ పోచం, రాజలింగు, పల్లె రాజయ్య, అరిగిల్ల సతీష్‌లు పాల్గొన్నారు.

## పేద బాలుడి వైద్య ఖర్చులకు రూ.1.13 లక్షలు సాయం



**ప్రజాపక్షం / ధర్మపురి :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ నిరుపేద బాలుడి వైద్య ఖర్చులకోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.13 లక్షలు విరాళాలు అందించి అండగా నిలిచారు. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన మద్దిరాల మనోహర్, సరిత దంపతుల కుమారుడు రిత్విక్ గత 6 నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తండ్రి మనోహర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పేదరికంతో కుమారుడి వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అక్కడి సామాజిక మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి జూన్ 5 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి బాలుడి వైద్యానికి సాయం అందించాలని మిత్రులను కోరాడు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన దాతలు రూ. 1.13 లక్షల విరాళాలను బాలుడు తల్లి సరిత బ్యాంకు ఖాతాకు పంపించారు. దాతల విరాళాలతో బాలుడికి వైద్య సేవలు అందిస్తున్నారు.

## పదవీ విరమణ పొందిన టైపిస్టు మసూద్

### జిల్లా ఇన్‌చార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్న ఎం.డి మసూద్ నేడు సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్ కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎం.డి. మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతున్నారని తెలిపారు.పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు.ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పోందుతున్న ఎం.డి. మసూద్ మాట్లాడుతూ టైపిస్ట్ గా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సేవలు అందించడంలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎం.డి. మసూద్ కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి.పిఆర్.ఓ స్టాఫ్ , బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపరాదు: ఎస్ఐ



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి వెల్లడించారు.సోమవారం కామరెడ్డిసిరిసిల్లా ప్రధాన రహదారి గొల్లపల్లి శివారులో వాహనాలు తనిఖీలు చేపట్టారు.అతివేగంతో వాహనాలు నడిపినా మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు.మద్యం తాగిన ఇద్దరి వ్యక్తులపై చర్య తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మీడియాపై దాడి పిరికి పందాల చర్య

### దాడిని ఖండించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్‌రెడ్డి , దూడ జీవన్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాపై దాడి చేయడమంటే పత్రిక స్వేచ్ఛను హరించడమేనని, ఇది హేయమైన చర్య అని జగిత్యాల, బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, దూడ జీవన్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం జగిత్యాలలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల ప్రభుత్వానికి , ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు చెరదీసి చేసే మీడియా కార్యాలయాలపై దాడి చేయడం క్షమించరానిదన్నారు. తమ కుటుంబాలను వదిలి 24 గంటలు పనిచేసే పాత్రికేయులు, కార్యాలయాలపై దాడి చేయడం పిరిక పంద చర్యల అని వారు అభివర్ణించారు. ఇలాంటి ఘటనలు పునారువృత్తం కాకుండా చూడాలని వారు ప్రభత్వాన్ని కోరారు. పాత్రికేయులు పిప్పరి శ్రీనివాస్, చింత రోజా, చిర్ర సత్యం, కాముని శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, శంకర్, సంతోష్, బోరగల్ల లావణ్య, నక్క సతీష్, మహేంద్రనాథ్ తదితరులు మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహాన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి పార్టీ మండల అధ్యక్షుడిగా రమేష్



**ప్రజాపక్షం/శంకరపట్నం:**తెలంగాణ జనసమితి పార్టీ శంక రపట్నం మండల అధ్యక్షునిగా నెలవేణి రమేష్‌ను నియ మించినట్లు జిల్లా కన్వీనర్ మోరె గణేష్ తెలిపారు. ఈ సంధ ర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలంగాణ జనసమితి విద్యార్థి విభా గం, యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి నెలవేణి రమేష్‌కు అవకాశం కల్పించాల్సిందిగా ముక్కెర రాజు సూచన మేరకు ఎమ్మెల్సీ, తెలంగాణ జనసమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. మున్ముందు ప్రజా సమస్యల పట్ల, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. నెలవేణి రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసినందుకు ప్రొఫెసర్ కోదండరాం,ముక్కెరరాజు,మోరె గణేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కలెక్టర్ కార్యాలయం ముట్టడి

### రైతు భరోసా డబ్బులు ఇప్పించాలని డిమాండ్

### ప్రజాసంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**9వ ప్యాకేజ్ పైప్‌లైన్ పనుల్లో భాగంగా భూమి పట్టాలు కోల్పోయిన రైతులకు తిరిగి పట్టాలు ఇప్పించాలని రైతులు ప్రజా సంఘాల నాయకులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల పోరాటం ఫలితంగా భూమి పట్టాలు తిరిగి అధికారులు ఆన్‌లైన్‌లో ఎక్కించారని, అలాగే నిలిచిపోయిన రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించి, రైతు భరోసా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ భవన్ నూతన కార్యవర్గానికి టిఎన్‌జిఓఎస్‌ల అభినందనలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని ఎక్సైజ్ భవన్ సెక్రటరీగా ఎన్నికైన పులి నగేష్ గౌడ్, ట్రెజరర్‌గా పట్టెం శ్రీనివాస్‌లు పదవీ బాధ్యలు చేపట్టిన సంధర్భంగా సోమవారం టిఎన్‌జిఓఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, టిజివోస్ జిల్లా అధ్యక్షుడు కాళీచరణ్, కార్యదర్శి అరవింద్, కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్ రావు, ఇతర నాయకులు కలిసి వారికి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం ఎక్సైజ్ ఉద్యోగి జనగాని యుగంధర్ రచించిన 'ఇదేమి యుద్ధం' పుస్తకాన్ని పద్యాలుగు బాషల ప్రావీణులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.నలిమెల భాస్కర్ ఇటీవలే కరీంనగర్ ఫిల్మ్ భవన్ వేదికగా ఆవిష్కరించగా తాజాగా ఉద్యోగ సంఘాల నాయకుల సమక్షంలో మరోసారి పుస్తకాన్ని ఆవిష్కరించారు. నేటి సమకాలీన పరిస్థితులు, వాటి స్థితిగతులపై తెలిపిన చైతన్యవంతమైన దీపికగా పుస్తకాన్ని కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్, నవాబ్, కిషన్, సుధాకర్ గౌడ్, టిఎన్‌జిఓఎస్ రాష్ట్ర నాయకులు, రాగి శ్రీనివాస్, హర్మిందర్‌సింగ్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, రమేష్ గౌడ్, కిరణ్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ చిరంజీవి, ఇతర ఉద్యోగులు, సిబ్బంది బి.కుమార్, జి.రవి, కుమార్ యాదవ్, కమలాకర్‌లు పాల్గొన్నారు.

## రౌటీషీటర్స్ నేర ప్రవర్తన మార్చుకోవాలి




**ప్రజాపక్షం/శంకరపట్నం:**రౌటీషీటర్స్ నేర ప్రవర్తన మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని కేశవపట్నం ఎస్సై శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం కేశవపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతిభద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైండోవర్ చేస్తామని తెలిపారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్పడితే జరిమానాతో పాటుగా జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.

## విద్యా సంస్థల 48 గంటల బంద్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెండింగ్‌లో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిపు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 3,4 తేదీల్లో నిర్వహించే 48 గంటల విద్యా సంస్థల బంద్ జయప్రదం కోరుతూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవరణలో బంద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు నరేష్ రత్న మాట్లాడుతూ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయని కారణంగా విద్యార్థులు విద్యా భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడుతున్నదన్నారు. ఫండ్స్ రిలీజ్ చేయని కారణంగా ప్రభుత్వ విద్యా సంస్థలు సైతం విద్యార్థుల నుండి ముందస్తు ఫీజులు వసూలు చేసే స్థాయికి విద్యా వ్యవస్థ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యా శాఖకి మంత్రిగా ముఖ్యమంత్రి ఉన్నపటికీ సమస్యలకు నిలయంగా విద్యా రంగం మారిపోవడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ప్రభుత్వ అధినేత విద్యా శాఖ పట్లచిత్తశుద్ధి తో పనిచేస్తే సమస్యలు ఎందుకు పునరావృతం అవుతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర మంత్రులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పెద్దపల్లి జిల్లా నాయకులు మౌనిక,రజిత,శారద, లావణ్య, చరణ్య, రమాదేవి,దేవకీ, రమ్య, మనీషా, రాణి, కవిత, శైలజ, రమ్య, వాణి, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌కి ఎంపికైన విద్యార్థులు



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపికలలో మండల కేంద్రంలోని పిఎంశ్రీ ఎంపిపిఎస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం ఉదయలక్ష్మి తెలిపారు. జిల్లా స్థాయి ఈవెంట్లో ఆర్ అక్షిత, జె హృతిక శ్రీ, బి సిల్వర్‌రాజ్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి హాకీంపేట, హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్లు సంపాదించారని అన్నారు.

## నిస్వార్ధ సేవలకు దక్కిన నిజమైన గౌరవం



**ప్రజాపక్షం/-సుల్తానాబాద్ :** లయన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ నిస్వార్ధ సేవలకు నిజమైన గౌరవం దక్కింది. లయన్స్ క్లబ్ ప్రతినిధిగా తాను అందించిన విశిష్ట సేవలకు అరుదైన గౌరవం లభించింది. లయన్స్ క్లబ్బుల్లో చురుకుగా పాల్గొంటూ లయన్ సేవలతో పాటు మనసున్న మహారాజుగా అనేక సందర్భాలలో నిరుపేదలకు, తోటి మిత్రులకు ఆపద సమయంలో అప్పన్న హస్తం అందిస్తూ ముందు కు వెళుతున్న లయన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి గ్లోబల్ లీడర్ షిప్ కోఆర్డినేటర్ గ తాను చేసిన విజయవంతమైన లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలకు గాను, లయన్స్ డిస్ట్రిక్ట్ 320 జి గవర్నర్ఎన్వీ రావు ఉత్తమ ప్రశంసా పురస్కారంని అందించారు. ప్రవీణ్ మాట్లాడుతూ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని భవిషత్తు లో ప్రజల తో పాటు సమాజానికి ఉపయోగపడే సేవలను ఎల్లవేళలా సేవలు అందిస్తానని అన్నారు. సేవా భావంతో ముందుకు వెళుతున్న మిట్టపల్లి ని పలువురు అభినందించారు.

## వనమహోత్సవం

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఆవరణలో కోనేరు దగ్గర సోమవారం వనమహోత్సవంలో భాగంగా వివిధ రకముల మొక్కలను ఆలయ ఈవో వి.అనూష నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, మాజీ ధర్మకర్త వాసం శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన డిఆర్‌డిఎ ఎపిఒ బాలయ్య



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి జిల్లా కార్యాలయంలో ఎపిఓ బాధ్యతలు నిర్వహించి సోమవారం రోజున పదవీ విరమణ పొందిన బాలయ్యకి జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఎ రఘువరన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన జీవితంలో తప్పనిసరిగా విరమణ అనేది తప్పనిసరి అని, బాలయ్య తన విధి నిర్వహణ చక్కగా నిర్వహించారని ఇక తన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం బాలయ్య దంపతులను సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు శాలువాల జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఎపిడి సునీత, జిల్లా డిఆర్.డిఏ, సెర్ప్, ఈజీయస్ అధికారులు, సిబ్బంది, కరీంనగర్, సిరిసిల్ల కి చెందిన సహ ఉద్యోగులు, జిల్లా ఎపియంల యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి, సి.సి.ల యూనియన్ అధ్యక్షులు మెట్టు. దాస్, యం. ఎస్. సి.సి ల జిల్లా అధ్యక్షురాలు బాలే. మరియా, పలువురు డి.పి.యం.లు, ఎపియంలు, సి.సి.లు, సెర్ప్, ఈజీయస్ సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బోనాల కవితల పోటీలు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయమైన బోనాల ఉత్సవాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్యం పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్మారాజు, శ్రీలక్ష్మీ, కటుకం కవిత ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల విశిష్టతను తెలుపుతూ 2530పంక్తుల కవితను అయిత అనిత 8985348424, లక్మరాజు శ్రీలక్ష్మీ 9789728413 వాట్సాప్ నంబర్‌లకు జూలై 5వ తేదీలోగా పంపవలసిందిగా తెలిపారు.

# పిసిఆర్ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం /జన్నారం:**జన్నారం మండలం గాంధీనగర్ లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. సోమవారం పిసిఆర్ (పూర్ణచందర్ రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా 30 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామని తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి ప్రోత్సాహంగా నిలిచేలా ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, మూల భాస్కర్ గౌడ్, షార్పొద్దీన్, దుర్గం తిరుపతి, స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/జన్నారం:**జన్నారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తోట లచ్చన్నను క్లబ్ ప్రెసిడెంట్‌గా, ఎర్ర ప్రవీణ్‌ను క్లబ్ సెక్రటరీగా, కామెరా ప్రేమ్ సాగర్‌ను ట్రెజరర్‌గా, రామడుగుల రమేష్ రావును క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ మోర బద్రిశం, జోన్ చైర్పర్సన్ కస్తూరి సతీష్ కుమార్, క్యాబినెట్ సభ్యులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జక్కు భూమేష్, అంజిత్ రావు, లయన్స్ క్లబ్ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను 24 గంటల్లో రికవరి



**ప్రజాపక్షం/కేరమేరి:**పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటల్లో గుర్తించి యజమానులకు అప్పగిస్తున్నామని ఎస్ఐ మధుకర్ తెలిపారు. సోమవారం కేరమేరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సాంకేతిక సహాయంతో వాటిని గుర్తించి స్వాధీనం చేసుకొని యజమానులకు అప్పగించడం జరిగిందన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, సిఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేస్తే ఫోన్‌ను గుర్తించడం సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాల పేరుతో పేదలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:**ఇళ్ల పట్టాల విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తోందని బిజెపి రాష్ట్ర నాయకుడు వెరబెల్లి రఘునాథ్ విమర్శించారు. సోమవారం శ్రీరాంపూర్ లోని సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా పట్టాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని విస్మరించి, పట్టాలు ఇవ్వకుండా పేదలను మరోసారి మోసం చేస్తోంది అని అన్నారు. ఇండ్ల కోసం పోరాడే ప్రజలను "ఇందిరమ్మ ఇళ్లు" పేరుతో తప్పుదోవ పట్టించడం బాధాకరమని విమర్శించారు. 18 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ పట్టాల పంపిణీపై స్పష్టత ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల పట్టాలు అందించేవరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని ప్రకటించారు. ఈ ధర్నాలో జిల్లా బిజెపి అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, సత్రం రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, పబ్బతనేని కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, మిట్టపల్లి మొగిలి, పానుగంటి మధు, పట్టి వెంకట కృష్ణ, కవెంకటేష్, కర్రె లచ్చన్న, రాజ్ కుమార్, ఆకుల నరేందర్, శ్రీనివాస్, కర్ణ శ్రీనివాస్, రవి, కొంతం మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులను జిల్లాలోనే సర్దుబాటు చేయాలి



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**గత సంవత్సరం రెగ్యులర్ అధ్యాపకుల నియామకంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తు డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను జిల్లాలోనే సర్దుబాటు చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణిని కోరారు. ఉపాధి కోల్పోయిన అధ్యాపకులు సోమవారం డిఐఈఓను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కమిషనర్ ను అతిథి అధ్యాపకుల సమస్యపై కలిసామన్నారు. రానున్న రోజుల్లో అయ్యే ఖాళీలలో అతిథి అధ్యాపకులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా విద్యార్థులు ఉన్న కళాశాలల్లో భర్తీ చేసే అవకాశం ఉందని, అయితే జిల్లాలో 41 మంది అధ్యాపకులు ఉపాధి కోల్పోయారని, వీరిని జిల్లాలోనే తిరిగి సర్దుబాటు చేయాలని కోరారు. భర్తీ చేసే క్రమంలో సీనియార్టీని ప్రాతిపదికగా తీసుకున్నట్లయితే, సీనియర్లకు ప్రాధాన్యత లభిస్తుందని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె స్పందిస్తూ కమిషనర్, ప్రభుత్వ ఉత్తర్వులను ఆధారంగా చేసుకుని అతిథి అధ్యాపకులను తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు శ్రీనివాస్, మారుతి, రాంబాబు, సత్యనారాయణ, రాజన్న, సుశీల్,లక్ష్మి పాల్గొన్నారు.

# సింగరేణి అధికారులకు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం / మందమర్రి :**మందమర్రి ఏరియాలో సుదీర్ఘకాలంగా సేవలందించిన సింగరేణి అధికారులు పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన వీడ్కోలు సభలో జనరల్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి అనివార్యం. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. సోమవారం జి.ఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ దేవేందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సభలో ఈ అండ్ ఎం ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, జి.ఎం పి.ఏ ప్రసాద్, జూనియర్ ఆఫీసర్ బుచ్చయ్యలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ పటేల్, జి.ఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీ గీతిక, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యురియాను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సుచిత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో పాత్రికేయులతో మాట్లాడుతూ వాంకిడి మండలం కమాన గ్రామంలోని హాక ఫార్మా కేంద్రానికి వచ్చిన యూరియాను రైతులకు ఒక బస్తా చొప్పున రూ. 360లకు విక్రయించారని ఆరోపించారు. అదేవిధంగా మండలంలోని రైతులకు హాక ద్వారా ఇవ్వాల్సిన యురియాను ఇతర ప్రైవేట్ దుకాణం దారులకు ఇవ్వడంతో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు హాక ఫార్మకేంద్రం, అధిక ధరలకు విక్రయిస్తున్న ట్రేడర్స్ లైసెన్స్‌ను రద్దు చేసి వారిపై తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతిపత్రం అందజేశారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం




**ప్రజాపక్షం/జమ్మికుంట:**వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలున్న 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై వివరిస్తూ జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒ హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జె.రామ్‌సింగ్, డాక్టర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఎఎన్‌ఎం రజిత, ఆశా కార్యకర్త రహిమా సుల్తానా, విధ్యార్థులున్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కొరకై సబ్ కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం /బాన్సువాడ :**బాన్సువాడ రిజిస్టర్డ్ ప్రెస్‌క్లబ్ సభ్యులుగా ఉండి పాత్రికేయులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఇండ్ల స్తలాలను కేటాయించాలని కోరుతు ప్రెస్‌క్లబ్ సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రవిందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జపాల పాండురంగ శర్మ, ఉపాధ్యక్షులు చిదుర శివకుమార్, సీనియర్ పాత్రికేయులు వీరప్ప, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/మంచిర్యాల:**మంచిర్యాల ముల్కలలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. జూన్ 29న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ మీట్‌లో 12, 14 సంవత్సరాల వయో విభాగంలో మంచిర్యాల ముల్కల గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 14 సంవత్సరాల విభాగంలో ఎ. అరుణ్ కుమార్, 12 సంవత్సరాల విభాగంలో జి. సాయి చరణ్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాదులో జూలై 6న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచి శిక్షణ, పాఠశాల ప్రోత్సాహమే తమ విజయానికి కారణమని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిడి కుమ్మరి శ్రీకాంత్, పిఇటి మారెపాక సాగర్ లను పాఠశాల ప్రిన్సిపాల్ కె. మోహన్, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రమేష్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ పి. నాగేష్ అభినందించారు.

# పదవీ విరమణ పొందిన సర్వే అధికారికి ఘన సన్మానం

ప్రజాపక్షం/కాసిపేట:సర్వే అధికారిగా బాధ్యతల్ని విజయవంతంగా నిర్వర్తించిన దుస్సా ప్రకాష్‌కు ఘనంగా సన్మానం చేశారు. మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 గనిలో సర్వే అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన దుస్సా ప్రకాష్‌ను జూన్ 30న గని ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఐఎన్‌టియుసి యూనియన్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవికిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుస్సా ప్రకాష్ గారు తన సేవా కాలంలో క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరితో మెలిగి ప్రశంసలు పొందారు. ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితంలో ఒక దశ. ప్రతి ఉద్యోగి ఎదో రోజు ఈ దశను చేరుకుంటారు. ఆయనకు భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం కొనసాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. దుస్సా ప్రకాష్‌కు అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, కుటుంబ సభ్యులు కూడా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# దుర్గాభవానీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని వంకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజారులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరె సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మ ణ్, ఆలయ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు: సుధాకర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పసుపు బోర్డు ప్రారంభోత్సవం పేరుతో బీజేపీ నాయకత్వం ఎన్నిసార్లు నిజామాబాద్‌లో ప్రారంభం చేస్తుందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా పసుపు బోర్డుకు కావల్సిన నిధులు గానీ, కార్యాచరణ చేపట్టకుండా గతంలో మోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కార్యాలయం ప్రారంభిస్తూ ప్రచారం చేసుకుంటున్నారని ఇప్పటికైనా పసుపు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు ఓమయ్య, రఘురాంపాల్గొన్నారు.

## డిఎస్‌లేని లోటు తీర్చలేనిది

### నివాళులర్పించిన పంచముఖి మున్నూరుకాపు సంఘ నాయకులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**డిఎస్ లాంటి మహానాయకుడు లేని లోటు మున్నూరుకాపు సంఘానికి కాకుండా జిల్లాకు కూడా తీర్చలేనిదని పంచముఖి హనుమాన్ మున్నూరుకాపు కోశాధికారి యెల్మల్ శంకర్, శ్రీశైలం, సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ విగ్రహానికి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంతోష్, కిషన్, పోతన్న, రమేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## బిసి బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి డిమాండ్ చేశారు. బిసి బిల్లును అసెంబ్లీలో ఆమోదించినట్లుగా పార్లమెంట్‌లో ఆమోదించాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిసి హక్కుల సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన నేపథ్యంలో రాష్ట్రంలో 42 శాతం ఉన్నట్లు బిసి ని గుర్తించడం జరిగిందని బిసి బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం తెలిపిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పంపించామని, అదేవిధంగా ఇప్పటికీ ఎన్నోసార్లు క్యాబినెట్ సమావేశం జరిగిన బిసి బిల్‌పై కేంద్ర బిల్లును ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయాలన్నారు. 42 శాతం స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతాన్ని అమలుపర్చాలన్నారు. సమావేశంలో హన్మాండ్లు, రాధాకుమార్, సాయన్న, గోవర్ధన్ పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం

### ఎస్‌పి కాంతిలాల్ పాటిల్



**ప్రజాపక్షం /కాగజ్ నగర్:**మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ పిలుపునిచ్చారు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకై ప్రజలతో పాటు యువత, విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. డ్రగ్స్, గంజాయి వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, మంచి లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి వైపు కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ బానిసలుగా మారడం వల్ల వ్యక్తిగత జీవితంతోపాటు కుటుంబం, సమాజం కూడా ప్రభావితమవుతుందన్నారు. యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్న మాదకద్రవ్యాలను సమాజం నుండి పూర్తిగా తొలగించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగం జరిగినట్టు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712670551 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి చంద్ర, కాగజ్ నగర్ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్, ఎస్‌ఐలు ,కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫంక్షన్ హాల్స్‌లో వసతులు మెరుగుపరచాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:**కార్మికుల వసతుల కోసం క్లబ్స్, ఫంక్షన్ హాల్స్‌లో మెరుగుదల చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జెనరల్ మేనేజర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫంక్షన్ సమయాల్లో కార్మికులు సౌకర్యాల లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సింగరేణి గార్డెన్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో 10కి పైగా ఎసిలు ఉన్నా కేవలం 2 మాత్రమే పనిచేస్తున్నాయని, భోజనశాలలో ఫ్యాన్లు సరిగ్గా పని చేయడం లేదని అన్నారు. అందువల్ల డెజర్ట్ కూలర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గోదావరి ఫంక్షన్ హాల్, మనోరంజన్ సముదాయ్ హాల్ ప్రాంగణాల్లో వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల బురదమయంగా మారుతోందని, దీనికి శాశ్వత పరిష్కారంగా పూర్తి సిమెంట్ ఫ్లోరింగ్ చేయాలని సూచించారు. కృష్ణ కాలనీ ఫంక్షన్ హాల్‌లో భోజనశాల నిర్మాణంతో పాటు తగిన లైట్లు, నీటి ట్యాంక్ ఏర్పాటు, సిమెంట్ ఫ్లోరింగ్ అవసరమన్నారు. కార్మికుల సౌలభ్యం కోసం ఎస్‌సిఓఎ క్లబ్, సిసిసి సహా ఇతర ఫంక్షన్ హాల్స్, క్లబ్స్ బుకింగ్‌ను జిఎం ఆఫీస్‌లో కేంద్రీకృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి హాల్, క్లబ్‌కు ప్రత్యేక కేర్ నియమించి, విద్యుత్ సమస్యలు, నీటి కొరత, ఫర్నిచర్ తదితర సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్లతో ఉన్న ఒప్పందం ప్రకారం కార్మికులు చెల్లించే రూ. 558 రెంటును అన్ని కమ్యూనిటీ హాల్స్, క్లబ్స్‌కు ఏకంగా వసూలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భీమ్ రావు, గరిగస్వామి, కలవేన శ్యామ్, బి ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల కల సాకారం..

**ప్రజాపక్షం/ముధోల్ :**కాంగ్రెస్ తోనే పేదల కల సాకారమవుతోందని మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు పథకాలను అందజేస్తోందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కొలవుదీరిన నాటి నుండి ప్రజలకు సుపరిపాలన అందించడంతో పాటు ప్రజాభిప్రాయం మేరకు తమ ప్రభుత్వం ముందుకెళ్తోందని పేర్కొన్నారు.ఇచ్చిన ఏ హామీ మరువకుండా ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ప్రభుత్వం అన్ని హామీలను అందించడానికి కృతనిశ్చయంతో పని చేస్తోందని తెలిపారు.ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పాలనను గమనించి సహకరించాలని కోరారు.లబ్ధిదారులు సైతం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న తమ సొంతింటి కలను కాంగ్రెస్ నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్‌కి,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఖాన్,నాయకులు సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్,కిషన్‌పటేల్,సయ్యద్ ఖలీద్,కిషన్ పతంగే, ఇమ్రాన్,పల్లెలనాగేష్,దిగంబర్‌తదితరులుపాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

### ఖానాపూర్ ఎంఇఒకు పదవీ విరమణ వీడ్కోలు..



**ప్రజాపక్షం/ఖానాపూర్:**పట్టణంలో సీఎం రావు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఖానాపూర్ మండల ఎంఈఓ ప్రేమ్ సాగర్ ఉపాధ్యాయ ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని,అందులో ముఖ్యంగా ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతమైనది ఎంతో మందిని ఉన్నత స్థాయిలో చూసే ఉపాధ్యాయులు,పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టడతారని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగ విరమణ ఎంతో గర్వకారణమైనదని,ఎందుకంటే ఎంతో మంది ఎన్నో అత్యుత్తమ స్థాయిలో ఉన్న వారందరినీ తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని అన్నారు.అదేవిధంగా పదవి విరమణ పొందుతున్న ఎంఈఓ ప్రేమ్ సాగర్ తమ యొక్క తదుపరి జీవితాన్ని,ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,కడాల గంగ నరసయ్య, ఎంపిడిఒసునీత,ఎంపిఒ రత్నాకర్ రావు,ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ,పలు మండలాల ఎంఇఒలు గంగాధర్,షేక్ హుసేన్,మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### ఇఒ అన్వర్ అలీ ఖాన్

**ప్రజాపక్షం/ముధోల్:**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఖాన్ అన్నారు.సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు.మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు.అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు.ప్రజల సహకారంలో పారిశద్ధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరగుతుందన్నారు.గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అవడం బాధ్యతగా అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనివి..



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండలంలోని కుమారి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో సురకంటిఒ వెంకట్‌రెడ్డి,ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి సోమవారం పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వచ్చి దంపతులిద్దర్నీ శాలువ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచినందుకు మీ సేవలు మరిచిపోలేనివి ఉంటాయని ఆయన సేవలను కొనియాడారు.ఇకముందు కూడా ఇదే సేవాభావంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,మాజీ ఎంపిపిలు రాథోడ్ సజన్,తుల శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్,రవీందర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో బాలశక్తి కార్యక్రమం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ పాఠశాలలోని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు.బాలికలు ఎదిగే క్రమంలో ఆరోగ్యంగా ఉండడానికి పోషకాహార లోపం అధిగమించి మంచి పౌష్ఠిక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించి,ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,ఆరోగ్య సిబ్బంది యోచన,రజిత,ఆశా సిబ్బంది మల్లీశ్వరి,సునీత,బాగ్య తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్ పరామర్శ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:**ఖానాపూర్ మండలంలో ఇటీవల అనారోగ్యాలకు గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సోదరుడు అడిదెల చిన్నయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడి చికిత్స అనంతరం ఇంటివద్దద విశ్రాంతి తీసుకుంటున్నారు.చిన్నయ్యను సోమవారం బిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్ పరామర్శించారు.ఆనారోగ్య కారణాలు,చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులుఉన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ముఖ్య అతిథిగా హాజరైన పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చేపూర్ గ్రామంలోని గురడి కాపు ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయుడు వినోద్‌కుమార్ పదవి విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో భాగంగా చేపూర్ గ్రామంలో సోసల్ టీచర్‌గా పనిచేసి విద్యార్తులు, గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన టి. వినోద్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. అనంతరం ప్రదానోపాధ్యాయురాలు చేతనకుమారి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అన్ని ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకున్నదని విద్యార్థుల భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడంలో కీలకంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, ఉపాధ్యాయులు పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కిషన్, ఆర్మూర్, ఆలూరు, వేల్పూర్ ఎంఈవోలు పి. రాజగంగారాం, కె. నరేందర్, రేణుక, జిల్లా అసోసియేట్ అద్యక్షులు గంట అశోక్, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి సంగెం అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారులకు స్టీలు వాటర్ బాటిల్స్ పంపిణీ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండిట్ ఉపాధ్యాయురాలు సందుగుల శ్రీదేవి విధ్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, మాజీ కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా స్టీలు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. పాఠశాలలోని 160 మంది విద్యార్థులకు రూ.20 వేల విలువైన స్టీలు వాటర్ బాటిల్స్‌ను అందించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయురాలు శ్రీదేవిని స్థానిక కార్పోరేటర్ కొలగాని శ్రీనివాస్ సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మమత, వినోద, మంగ, శ్రీలత, వెహరున్నీసా, ప్రణీత, సమత, అజయ్ కుమార్ తదితరులున్నారు.

## ఎస్‌బిఐ 70వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) స్థాపించబడిన తేది జూలై 1 1995 నుంచి రేపటితో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలోని మొత్తం 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారంభమైన సంస్థ,1955 జూలై 1 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది,ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి,దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు.వినియోగదారులకు సురక్షితంగా,వేగవంతంగా,విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని,ప్యూర్ బ్యాంకింగ్,నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు .వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,అనాథాశ్రమాలకు అవసరమైన వస్తు సామగ్రి పంపిణీ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవసరమైన సామగ్రి అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్ గోపాల్ పేర్కొన్నారు.

## విగ్రహానికి డిఎస్ పోలిక ఇనుమంతైనా లేదు ?



**ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి:**ఆయన రాజకీయ దురంధరుడు, అప్పట్లో రాజకీయాలను శాసించారు. రెండుసార్లు పీసీసీ అధ్యక్షునిగా పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకవచ్చారు. మంత్రిగా మెప్పించాడు. ఆయన మరణానంతరం ఆయన చిన్నకుమారుడు జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంతో ప్రేమతో రూ.40 లక్షలు వెచ్చించి తండ్రి విగ్రహాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ఆదివారం ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాగా అక్కడికి వచ్చిన వారు ప్రతిఒక్కరి నోట ఈ విగ్రహం డిఎస్‌దేనా ? అనే మాట వినిపించిందలా అనిపించడం లేదని కల కనిపించడం లేదని మాట్లాడుకోవడం విశేషం. కాంగ్రెస్‌లో పుట్టి పెరిగి అన్ని తానై వ్యవహరించిన డిఎస్‌కు బిజేపీ ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణతో పాటు బీజేపీ పద్ధతులు నచ్చ విగ్రహం చెక్కే సమయంలో ముఖం మూడ్చుకున్నడేమో అని కాంగ్రెస్ అభిమానులు బహిరంగంగానే అనుకుంటున్నారట. ఆయన యంగ్ ఏజ్‌లో ఉన్నట్లు తయారుచేయించడం జరిగిందని చెప్పటం విస్మయానికి గురిచేస్తోంది.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో డిఎస్ కల ఉట్టిపడేలా మరోక విగ్రహం: ధర్మపురి సంజయ్**

కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిమానులు మెచ్చేలా కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి అందరివాడు ధర్మపురి శ్రీనివాస్ విగ్రహం ప్రజలందరి సమక్షంలో అనువైన స్థలంలో ఏర్పాటు చేయనున్నట్లు చర్చ కొనసాగుతుంది. కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనువైన స్థలంలో డిఎస్ కల ఉట్టి పడేలా మంచి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు.

## వామపక్ష నాయకుల నిర్బంధాన్ని ఖండిస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మంత్రులు, ముఖ్య నాయకుల పర్యటన సందర్భంగా వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులను ముందస్తు పేరుతో నిర్బంధాలకు గురిచేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని, వ్యక్తి బావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని ఇది ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. సోమవారం దర్నాచౌక్‌లో వామపక్షాల ప్రజాసంఘాల ఆద్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నిజామాబాద్ పర్యటన సందర్భంగా ఆదివారం ప్రజా సంఘాల నాయకులని అక్రమంగా నిర్బందంలోకితీసుకోవడాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాల కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ అమిత్‌షా నిజామాబాద్ జిల్లా పర్యటన వల్ల జిల్లా ప్రజలకు, రైతులకు ఎలాంటి లబ్ది చేకూరలేదన్నారు. ఇప్పటికే ప్రారంభించిన పసుపు బోర్డును మరోసారి ప్రారంభించడం, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పసుపు బోర్డుకు అధికారులను, సిబ్బందిని, నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఎం.నరేందర్, జిల్లా నాయకులు , సిపిఎం జిల్లా నాయకులు బి. సుజాత, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల పట్టణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

### అధ్యక్ష అభ్యర్థి ఆర్వపల్లి పురుషోత్తంగుప్తా




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ఒక్క అడుగు నా కోసం వేయండి. ఎల్లవేళలా మీ కోసం పది అడుగులు వేస్తానని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షునిగా, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా సేవలందించిన తాను ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం ముందుకు వస్తున్నానని తన ప్యానల్‌ను గెలిపించాలని ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష అభ్యర్థి ఆర్వపల్లి పురుషోత్తం గుప్తా అన్నారు. సోమవారం జిల్లా ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఈసందర్భంగా తాను సంఘానికి చేసిన సేవలను గుర్తు చేసి మాట్లాడారు. జూలై 6న ఉదయం 8 గంటల నుంచి 5 గంటల వరకు శివాజీ నగర్‌లోని నూతన వైశ్య ఉన్నత పాఠశాల మానిక్‌భవన్‌లో అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్ష అభ్యర్థి ఆర్వపల్లి పురుషోత్తంగుప్తా పేర్కొన్నారు. రాజకీయ కుటుంబంలోని కొంతమంది వ్యక్తులు అన్ని పదవులు తమకే కావలని చూస్తున్నారని, అలాంటివి జరగకుండా నిస్వార్థంగా పని చేసే మాలాంటి వారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బచ్చు పురుషోత్తం, నంగునూరు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, కట్కం సుభాష్, సంపత్‌కుమార్, శ్రీనాథ్, శ్రీనివాస్, దేవరాజ్, సురేష్‌కుమార్, ప్రవీన్‌కుమార్, రాజమౌళి, అశోక్, కృష్ణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గాంధీచౌక్ మాజీ కౌన్సిలర్ మేడారం అపర్ణప్రదీప్ స్పష్టం చేశారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని 24వ వార్డు గాంధీచౌక్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించాలనే ఆశయంతో 5 లక్షల సబ్సిడీ లోన్ ను మంజూరు చేసి,ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.పేదల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆమె పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పరం జ్యోతి,మాజీ కౌన్సిలర్ మేడారం ప్రదీప్,వీబీస్ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్,వార్డు కమిటీ సభ్యులు తాండ్ర సుగుణకర్,రాజుల లక్ష్మి ,గుంజాల శ్రీరామ్ మోహన్,బెజ్జరం ప్రదీప్,ఉల్లిగడ్డల రవి,సంగీత,శ్రీ లత తదితర నాయకులు పాల్గొన్నారు.

## నవనాథపురం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా కిరణ్ పంతులు ఏకగ్రీవంగా ఎన్నిక

**ప్రజాపక్షం/ఆర్మూర్ :**నవనాథపురం బ్రాహ్మణ సంఘం అద్యక్షుడుగా మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితుడు పి. కిరణ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గౌరవ అద్యక్షులుగా సత్యం, ఉపాధ్యక్షుడుగా వెంకన్న, కోశాధికారిగా కిషోర్, సభ్యులుగా గోపన్న, శంకర్ రావు, సుధీర్ శర్మ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పి. కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన ఎన్నికకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పరిచే దిశగా ప్రయత్నం చేస్తానని, సంఘస్తుల సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని గోదావరిఖని ఆర్టీసీ డీఎం నాగ భూషణం అన్నారు. సుధీర్ఘ కాలం గోదవరిఖని ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా సేవలందించి పదవి విరమణ చేసిన కేతిరెడ్డి బాల్‌రెడ్డికి డీఎంతో పాటు కార్మిక సంఘం నేతలు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 ఏళ్ల పాటు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి,పదవ వీరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, కుటుంబసభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ సంధ్యారాణి, ఆర్టీసీ ట్రాఫిక్ సీఐ గీతాకృష్ణ, హెడ్‌క్లర్క్ శంకరయ్య, యూనియన్ నాయకులు డీకే స్వామి, జేఆర్ రెడ్డి, ఆలీబాబా,పద్మావతి, ఇందిరాతో పాటు స్నేహితులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం గంగాధర మండలం బూరుగుపల్లిలోని ఆయన నివాసంలో మున్సిపల్ కౌన్సిల్ కరీంనగర్ జిల్లా మాజీ చైర్మన్, చొప్పదండి 6వ వార్డు మాజీ కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో రవిశంకర్ దీవెన దంపతులను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా వడ్లూరి గంగరాజు మాట్లాడుతూ సంక్షేమ పాలనకు మారుపేరు సుంకె రవిశంకర్ నాయకత్వం అనేక మానవతా కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆయన భగవంతుగు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సిఎం,పిసిసి చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాపక్షం/భీమ్‌గల్:మండల ప్రజల చిరకాల కోరిక కోర్టును మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి,పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ చిత్రపటాలకు సోమవారం నాడు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోదిరె స్వామి అధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతు ఎన్నో యేళ్ళుగా కళగానే మిగిలిన కోర్టును కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పద్దెనిమిది నెలల కాలంలోనే మంజూరు చేసిందన్నారు.గతంలో మండలానికి వచ్చిన పిసిసి అధ్యక్షునికి కోర్టు మంజూరు చేయాలని కోరడంతో వెంటనే లా సెక్రెటరితో మాట్లాడి కోర్టును మంజూరు చేయించారని తెలిపారు.మండల ప్రజల తరుపున నియోజకవర్గ ఇంచార్జీ సునీల్‌రెడ్డి,టిజిఎండిసి కార్పోరేషన్ చైర్మన్ అనిల్,కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,సీడ్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్,ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంతరావ్,మాజీ ఎంపిపి కన్నే సురేంధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల రాజశ్రీలక్ష్మణ్,ముచ్కూర్ సోసైటి చైర్మన్ బంగ్ల దేవేంధర్,విడిసి అధ్యక్షుడు నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్‌గల్ ఎస్ఐగా సందీప్

ప్రజాపక్షం/భీమ్‌గల్:భీమ్‌గల్ ఎస్ఐగా సందీప సోమవారం నాడు భాధ్యతలు స్వీకరించారు,ఈ సందర్భంగా ఎస్ఐ సిఐ పోన్నం సత్యనారాయణ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఇదివరకు ఇక్కడ భాధ్యలు నిర్వహించిన జి.మహేష్‌ను ఉన్నత అధికారులు బదిలి చేశారు.

## చంద్రమౌళీశ్వర ఆలయంలో పూజలు



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలకేంద్రంలోని చంద్రమౌళీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు, గణపతి ఉపాసకులు సంజీజవ్‌రావు శర్మ తెలిపారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ధర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బోధన్:జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకొని బోధన్ ఇస్కాన్ ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలో జగన్నాథ రథయాత్ర ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, శ్రీమాన్ వైష్ణవాంగ్రీ సేవక్ దాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని పెగడాపల్లి రోడ్డులో గల అలివేలు మంగమ్మ ఆలయం సమీపం వద్ద బల భద్ర, సుభద్ర, జగన్నాథ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రథయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇస్కాన్ సేవలు అభినందనీయమని కొనియాడారు. వారి ఆధ్వర్యంలో నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి పట్టణంలో నాలుగు ఎకరాల స్థలం కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆచన్‌పల్లి నుంచి ప్రారంభించిన జగన్నాథ రథయాత్ర శక్కర్‌నగర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ శివాలయం కమాన్ వరకు చేరుకొని తిరిగి అంబేద్కర్ చౌరస్తా మీదుగా టీటీడీ కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మహా ప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు ,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పదవీ విరమణ సర్వ సాధారణం



ప్రజాపక్షం/బోధన్:ఉద్యోగులు పదవి విరమణ సర్వసాధారణమని మండల పరిషత్ అధికారులు అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా వర్ని మండల ఆఫీస్ సబార్డినేట్ కానుగుల గంగాదేవి,లక్ష్మణ్ రావు పదవి విరమణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు గంగాదేవి ను ఘనంగా సత్కరించారు. 2004 నుంచి మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్‌గా విధులలో చేరి 21సంవత్సరాలుగా సేవలు అందించారన్నారు. కార్యాలయ పని వేళలో సమయపాలన పాటించి, కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చిన వారితో మంచిగా వ్యవహరించి వారి పనులు గంగాదేవి చేసి మంచి పేరు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్,ఎంపీపీ స్టాఫ్, ఈజీఎస్ స్టాఫ్ పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఒకే నెంబరు రెండు బైకులకు

### అధికారుల నిర్లక్ష్యమా

### ఆకతాయిల పనేనా

ప్రజాపక్షం/ఆర్మూర్:మునిసిపల్ కేంద్రంలోని పెర్కిట్‌కు చెందిన నచ్చు చిన్నారెడ్డి అనే రైతు 2015లో హోండా షైన్ వాహనం కొని అతని భార్య పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకోగా ఆ బండికి టిఎస్ 16 ఈ ఎఫ్0073 నెంబరు కేటాయించారు. ఆ నెంబరు ప్లేట్ కలిగిన బండిపై ట్రాఫిక్ నిబంధనలు పాటించలేదని 2020,24 సంవత్సరాలలో పోలీసు వారు చలానా విధించగా అది అలాగే పెండింగ్‌లో ఉండడంతో అతని ఇంటికి చలానా కట్టాల్సిందిగా పోలీసు శాఖ నుండి నోటీసులు రావడంతో ఖంగుతిన్నాడు. ఇప్పటివరకు తన ద్విచక్రవాహనాన్ని నిజామాబాద్ తీసుకెళ్లింది లేదని అలాంటపుడు తనకు చలానా ఎలా విధిస్తారని ఈ చలాన్ వెబ్‌సైట్‌లో తన బండి నెంబరుపై ఉన్న పెండింగ్ చలాన్ల గురించి వెతకగా తన ద్విచక్ర వాహనం యొక్క నెంబరు ప్లేటును బుల్లెట్ బండికి పెట్టుకొని గుర్తుతెలియని వ్యక్తులు తిరుగుతున్నారని గమనించారు. ఆ వ్యక్తి యొక్క బండి నెంబరు, బాధితుడి బండి నెంబరు ఒకటే అయి ఉండడం విశేషం. బాధితుడు వెంటనే పోలీసులను కలిసి తనకు కేటాయించిన ద్విచక్ర వాహన నెంబరు ఇంకొకరికి కేటాయించారా? లేకుంటే తన నెంబరు ప్లేట్లు పెట్టుకొని ఆ వ్యక్తి తిరుగుతున్నాడు అనేది కనుక్కోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకవేళ ఆ వ్యక్తి తన ద్విచక్ర వాహన నెంబరుని పెట్టుకుని తిరిగితే అతనిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు డిమాండ్ చేశాడు. విచిత్రం ఏమిటంటే ఇదే విషయమై ఫిర్యాదు చేయడానికి ఆర్మూర్ పోలీసు స్టేషన్ వెళ్ళగా అక్కడున్న ఓ కానిస్టేబుల్ ఈ ఫిర్యాదు ఇక్కడ కాదు నిజామాబాద్‌లో ఇవ్వాలని ఆ రైతుతో చెప్పడంతో అవాక్కయ్యాడు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూల్‌పై చర్యలు

ప్రజాపక్షం / నిజామాబాద్‌అర్బన్:అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రఘురాం అన్నారు. సోమవారం అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని సుభాష్‌నగర్‌లో గల నారాయణ స్కూల్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగాసోమవారం నారాయణ విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించినట్టు పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్ నగరంలోని నారాయనణ స్కూల్ ముందు ధర్నా చేపట్టారు. నారాయణ పాఠశాలలో అధికఫీజులు వసూలు చేస్తు విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. వేలకొద్ది రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేయడమే కాకుండా స్టేషనరీ పేరుతో ఒక్కో విద్యార్థి దగ్గర 21 వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీ సుకోవాలని దాంతోపాటు పీజు నియంత్రణ చట్టం అమల య్యే విధంగా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎఐఎస్ఎఫ్ జిల్లా స హాయ కార్యదర్శి కుషాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారంతో ఉన్న బ్యాగు అందించేందుకు ఎఎస్ఐ కృషి

ప్రజాపక్షం/సుల్తానాబాద్:బస్సులోమర్చిపోయినబంగారంతో ఉన్న బ్యాగును తిరిగి మహిళకు అప్పగించేందుకు సుల్తానాబాద్ఏఎస్ ఐ కృషి చేశారు. మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన ముంజాల సాధన భర్త కుమారస్వామి సోమవారం ఉదయం గోదావరిఖనిలో బస్సు ఎక్కి జమ్మికుంటకు వెళ్లేందుకు సుల్తానాబాద్ బస్టాండ్ లో బ్యాగు మర్చిపోయి, దిగి తన బ్యాగును బస్సులో మర్చిపోయానని గ్రహించి అందులో రెండు తులాల బంగారం 36, రూపాయల నగదు ఉండడంతో లబోదిబోమంటూ సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించింది పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ ఐ కొమురయ్య చాకచక్యంగా వ్యవహరించి కరీంనగర్ ఆర్టీసీ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించడంతో అధికారులు కరీంనగర్ చేరుకున్న బస్సులో వె తకడంతో సాధన కోల్పోయినబ్యాగులభించిందిఆర్టీసీఅధికారులు సాధనకు బ్యాగు అందించడంతో ఆమె ఆర్టీసీఅధికారులతోపాటుఎఎస్ఐకొమురయ్యకుకృతజ్ఞతలుతెలిపారు.

## న్యాయ సేవా సహాయకుల భవిత కేంద్ర సందర్శన

ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :చదువు మనిషిని సంస్కరిస్తుంది. సంస్కారం పెంచుతుంది అని న్యాయసేవ సహాయకుడు పోలీసు అధికారి జీవన్‌రావు అన్నారు. సోమవారం గూపన్‌పల్లి గ్రామంలోని మండల ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రాన్ని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఉత్తర్వుల మేరకు పిఎల్‌వి ఉమామహేశ్వర రావుతో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల చదువు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రం ద్వారా బుద్ధి మాంద్యత కలిగిన పిల్లలకు మనోవికాసంతో పాటు ఆరోగ్య అవసరాలను తీరుస్తు బుద్ధిమాంద్యత పిల్లలను మనోవికాసానికి తోడ్పడుతున్నాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా అనునిత్యం డాక్టర్ల పర్యవేక్షణ ఫిజియోథెరపిస్టు సైక్రియాట్రిస్టుల పర్యవేక్షణతో తల్లిదండ్రులకు బుద్ధి మాంద్యత పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తు పిల్లల భవిష్యత్తుకు ఈ కేంద్రాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు విద్యా ప్రాధాన్యాన్ని విద్య ఆవశ్యకతను తెలిపారు. కార్యక్రమంలో భవిత కేంద్ర నిర్వాహకుడు రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన యూత్ అధ్యక్షుడు

ప్రజాపక్షం/మోర్తాడ్:నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షుడు అర్గుల రమేష్ సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా అర్గుల రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర యువజన అధ్యక్షుడిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశానన్నారు. అనంతరం శాలువా కప్పి సన్మానించి, తమకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని శివ చరణ్ రెడ్డిని కోరినట్లు రమేష్ తెలిపారు.

## పిదచన్ కోసం పడిగాపులు



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఫించన్ తీసుకునే వృద్ధులు సోమవారం బైఠాయించారు. తమకు ఫించన్ డబ్బులు ఇచ్చే పోస్టల్ సిబ్బంది లేకపోవడంతో ఇతర గ్రామాల వారికి ఇంచార్జీ భాధ్యతలు అప్పగించారని, వారు ఆదివారం ఫించన్ డబ్బులు లబ్ధిదారులకు అందించగా లబ్ధిదారుల్లో కొంతమందికి ఫించన్ డబ్బులు ఇచ్చే విషయం తెలియక సోమవారం ఉదయం పంచాయతీ వద్దకు చేరుకోగా ఉదయం 11 గం.లు అయినా పోస్టల్ సిబ్బంది రాకపోవడంతో వారు ఎదురుచూసి ఎదురు చూసి తిరిగి వెనక్కి వెళ్ళిపోయారు. ఇప్పటికైనా పోస్టల్ సిబ్బంది సమయపాలన పాటించి లబ్ధిదారులందరికి ఫించన్ డబ్బులు అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



ప్రజాపక్షం/నిజాంసాగర్: ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఇరిగేషన్ శాఖ ఏఈలు కొనియాడారు. నిజాంసాగర్ నీటిపారుదల శాఖలో గత 43 సంవత్సరాలుగా మజ్దూర్‌గా విధులు నిర్వహించిన చాకలి సాయవ్వ పదవీ విరమణ కార్యక్రమాన్ని సోమవారం నీటిపారుదల శాఖ అతిథిగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయవ్వ దంపతులను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఆమె తన పదవీ కాలంలో అందరి మన్ననలు పొందేలా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ అక్షయ్‌కుమార్, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది కాశీనాథ్, యూసుఫ్, తోటి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.